


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

బుధవారం 27, మార్చి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# తాండ్రకు నీరాజనం



- బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్రకు అపూర్వ స్వాగతం
- జిల్లా సరిహద్దున ఘన స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు
- మేళ తాళాలు, బాణాసంచాతో భారీ ప్రదర్శన
- ఖమ్మం మున్నేటి దగ్గరనుండి బీజేపీ భారీ ర్యాలీ
- బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం
- జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగిన ఖమ్మం
- దేశవ్యాప్తంగా మరోసారి మోడీదే హవా :తాండ్ర వినోద్ రావు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్







2024 పార్లమెంటు ఎన్నికల్లో హాట్ సీటుగా మారిన ఖమ్మం లోక్ సభ సీటును దక్కించుకొని తొలిసారిగా ఖమ్మం వచ్చిన బిజెపి ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు ఖమ్మం గుమ్మంలో అపూర్వ స్వాగతం లభించింది. వందలాది మంది బిజెపి కార్యకర్తలు కార్లు, ద్విచక్ర వాహనాలతో వినోద్ రావుకు ఖమ్మం జిల్లా సరిహద్దున నాయకను గూడెం వద్ద గ్రాండ్ వెల్కమ్ పలికారు. మేళతాళాలు బాణాసంచా పేలుస్తూ జైశ్రీరామ్ నినాదాలతో ఖమ్మం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిజెపి ఎంపీ అభ్యర్థి వినోద్ రావు తో పాటు, జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, బీజేపీ సీనియర్ నేత ధర్మారావు తదితరులు జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనస్వాగతం పలికారు. హైదరాబాదు నుంచి వచ్చిన ఆయనకు ఖమ్మం జిల్లా సరిహద్దు నాయకన్ గూడెం దగ్గర ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి కార్లలో ర్యాలీగా ఖమ్మం కాల్వఒడ్డు వద్దకు చేరుకోగానే వందలాది యువ కార్యకర్తలు బైక్ ర్యాలీ తో స్వాగతం పలికారు. జై శ్రీ రామ్, జై మోడీ, జై వినోద్ రావు నినాదాలతో ఖమ్మం మార్మోగింది. మయూరి సెంటర్జ్ జెడ్ పి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేశారు. అనంతరం బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతూ - గెలుపే లక్ష్యంగా పోరాడతామని క్లస్టర్ కన్వీనర్ ధర్మారావు చెప్పారు. ఖమ్మం పార్లమెంటును కూడా గెలిచే మోడీ ప్రభుత్వం లోని 400 సీట్లలో ఖమ్మం సీటు కూడా ఉండేటట్లు గెలుస్తామని జిల్లా అధ్యక్షుడు గెల్లా సత్యనారాయణ దీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మరొక్కసారి నరేంద్ర మోడీ పరిపాలన రావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారని ఈ సందర్భంగా వినోద్ రావు అన్నారు. దేశ వ్యాప్తంగా మోడీ ప్రభంజనం తెలంగాణలో కూడా స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఈ సారి ఖమ్మంలో కమలవికాసం తథ్యం అన్నారు. ఖమ్మంలో కూడా ఏ పల్లెకి పట్టణానికి వెల్లిన ఎక్కడికి వెళ్ళినా ప్రజలు, యువత మహిళలు, రైతులు రైతు కూలీలు భాజపా, మోడీలకు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. ఖమ్మం పార్లమెంటులో భాజపాన్ని గెలిపించాలని ప్రజలు ఎంతో ఆత్రుతతో ఉత్సాహంతో ఉన్నారని పేర్కొన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అధిష్టానం ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జాతీయ నాయకులు సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఖమ్మంలో కదం తొక్కిన కమలదళం

అనేక పరిణామాల మధ్య ఖమ్మం ఎంపీ సీటును దక్కించుకున్న బిజెపి నేత తాండ్ర వినోద్ రావుకు మంగళవారం ఖమ్మంలో బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జై శ్రీరామ్ నినాదాలతో హెూరెత్తిస్తూ వందలాదిమంది బీజేపీ కార్యకర్తలు కాల్వొడ్డు ప్రాంతంలో వినోద్ రావుకు ఘన స్వాగతం పలికారు. బాణాసంచా మేళ తాళాలతో ర్యాలీ నిర్వహించారు. తొలుత ఖమ్మం జిల్లా సరిహద్దు నాయకన్ గూడెం వద్ద వందలాధి కార్ల తో గ్రాండ్ గా ఖమ్మంలోకి ప్రవేశించిన వినోద్ రావుకు కాల్వొడ్డు వద్ద నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఖమ్మంలోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తాండ్ర వినోద రావు తదితరులు ప్రసంగించారు. ఒక విధంగా తాండ్ర వినోద్ రావు రాకతో బిజెపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపించింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ధర్మా రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యాం రాథోడ్, నున్న రవి, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావ కిరణ్, ఎస్టీ మర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్, వేణు గోపాల రెడ్డి కొవ్వూరు నాగేశ్వరావు దుద్దుకురి వెంకటేశ్వర్లు మండదపు ప్రభాకర్ రెడ్డి,మరుతి ప్రసాద్ జిల్లా నాయకులు మంద సరస్వతి, వేల్పుల సుధాకర్, బోయినపల్లి చంద్రశేఖర్, పిల్లలమర్రి వెంకట్, రాజ్పూట్ భద్రం, కుమిలి శ్రీను, పొట్లపల్లి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు